సేవాలాల్ గిరిజనుల ఆరాధ్య దైవం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కూసుమంచిలో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి

కూసుమంచి, ఫిబ్రవరి 19: గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కూసుమంచిలోని సేవాలాల్ భవన స్థలంలో సోమవారం నియోజవకర్గస్పెషల్ ఆఫీసర్ శ్రీరాం అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు కావాల్సిన నిబంధనలు పూర్తి చేయాలని, కొత్త గుడి, హాల్‌ల్లోనే సేవాలాల్ జయంతి జరుపుకుందామని అన్నారు. ఈ సందర్భంగా సేవాలాల్ భోగ్ బండార్‌లో పాల్గొన్నారు. చంద్రు నాయక్, మాజీ కార్పొరేటర్ రామూర్తి నాయక్, ఆర్డీవో గణేశ్, తహసీల్దార్ సతీశ్, ఇరిగేషన్ ఈఈ మంగలపుడి వెంకటేశ్వర్లు, గిరిజన సంక్షేమ డీడీ విజయలక్ష్మి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జీళ్ళచెరువు వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం నుంచి జరిగే బ్రహోత్సవాల్లో పాల్గొనాలని ఈవో నారాయణాచార్యులు, చైర్మన్ బేర్లె వీరబాబు మంత్రి పొంగులేటికి విజ్ఞప్తి చేశారు.

రైతులకు ఉపయోగపడేలా చొరవ చూపాలి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

రైస్‌మిల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి తుమ్మల

పెనుబల్లి, ఫిబ్రవరి 19: పెనుబల్లి పరిసర ప్రాంతంలోని రైతులందరికీ ఉపయోగపడేలా రైస్‌మిల్ యాజమాన్యం చొరవ చూపాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని లంకసాగర్ క్రాస్‌రోడ్డు మండాలపాడు పంచాయతీలోని నూతనంగా నిర్మించిన సూర్యతేజ రైస్ మిల్‌ను ఆయన స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం దిగుమతి చేసుకొని రైతులకు ఉపయోగపడేలా మిల్ నడిపించాలని అన్నారు. మిట్టపల్లి జనార్దన్‌రెడ్డి, వనమా సత్యప్రసాద్‌తో పాటు, పలువురిని అభినందించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, వ్యాపారులు పాల్గొన్నారు.

మదర్ థెరిస్సా ఆశ్రమానికి నిత్యావసరాలు అందజేత

ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 19: నగరంలోని న్యూరిడ్జ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు, కరస్పాండెంట్ మదర్ థెరిస్సా ఆశ్రమానికి బియ్యం, నిత్యావసర సరుకులు సోమవారం ఆశ్రమ నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కాపూరి పద్మావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజ్యాంగ వ్యవస్థలను నాశనం చేస్తున్న కేంద్రం

బోనకల్లు, ఫిబ్రవరి 19: బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలు అన్నింటినీ నాశనం చేస్తుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు విమర్శించారు. మండల కేంద్రంలో జరిగిన సీపీఎం మండలస్థాయి విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణ వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు.

ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠకు భూమిపూజ

సత్తుపల్లి రూరల్, ఫిబ్రవరి 19: మండల పరిధిలోని రేగళ్లపాడులో ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి సోమవారం గ్రామస్తులు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ బాధ్యులు మాట్లాడుతూ.. త్వరలో ప్రతిష్ఠతో పాటు ఆలయ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. భూమిపూజలో వడ్డంగి రవీంద్ర, జువ్వాజి రాజు, కోట వెంకటేశ్వరరావు, మడకం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ వినతులను వెంటనే పరిష్కరించాలి

కలెక్టర్ వీపీ గౌతమ్

ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ వీపీ గౌతమ్

మామిళ్లగూడెం, ఫిబ్రవరి 19 : గ్రీవెన్స్ డేలో ప్రజలు తమ సమస్యలపై అందజేసిన వినతులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ వీపీ గౌతమ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం గ్రీవెన్స్ డే(ప్రజావాణి) నిర్వహించి ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. అదే విధంగా ప్రజాపాలన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వెనువెంటనే పరిష్కారం చూపాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో శాఖల వారీగా అందిన దరఖాస్తులపై కలెక్టర్ సమీక్షించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్‌నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్.సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఓటర్ల తుది జాబితా విడుదల

భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తుది ఓటరు జాబితా రూపొందించి విడుదల చేసినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుంచి వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా అధికారులతో ఆయన మాట్లాడారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతివారం సమావేశాలు నిర్వహించి వారి సలహాలు, సూచనలను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. 18 ఏండ్లు నిండిన ప్రతిఒక్కరికీ ఓటరు జాబితాలో చోటుకల్పించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్‌నాయక్, ఖమ్మం, కల్లూరు ఆర్డీవోలు జి.గణేష్, అశోకచక్రవర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి విజయనిర్మల, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్లు కె.శ్రీరామ్, మదన్‌గోపాల్, కలెక్టరేట్ ఏవో అరుణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాంబాబు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ స్వామి పాల్గొన్నారు.

మల్లెంపాటి హరి కుటుంబానికి పరామర్శ

వైరాటౌన్, ఫిబ్రవరి 19: ఏన్కూరు మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో మల్లెంపాటి హరి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ పరామర్శించారు. హరి తల్లి ఇటీవల మృతిచెందడంతో సోమవారం జరిగిన దశదిన కర్మకు మదన్‌లాల్ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

ఇంటర్న్‌షిప్‌కు 'మిస్ట్' విద్యార్థిని ఎంపిక

సత్తుపల్లి, ఫిబ్రవరి 19: పట్టణంలోని కొత్తూరులో ఉన్న మదర్ థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ (సీఎస్సీ) చదువుతున్న షక్ ఇష్‌రత్ టెక్నోహ్యాండ్స్ ఇండియా ఐటీ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఇంటర్నషిప్‌కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ చలసాని హరికృష్ణ సోమవారం తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ చలసాని హరికృష్ణ, సెక్రెటరీ కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, ఇంజినీరింగ్ డీన్ జాకీర్ హుస్సేన్, సీఎస్సీ విభాగం పి.మారేశ్వరరావు విద్యార్థినికి అభినందనలు తెలిపారు.

'పది' విద్యార్థులకు అల్పాహారం

రఘునాథపాలెం, ఫిబ్రవరి 19: మండలంలోని చిమ్మపూడి గ్రామానికి చెందిన సంపత్‌కుమార్ తనకు పెళ్లి అయితే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారానికి అయ్యే ఖర్చును అందజేస్తానని చెప్పాడు. ఆదివారం పెళ్లి చేసుకున్న ఆ సంపత్‌కుమార్ సోమవారం తన భార్య రాజశ్రీని తీసుకెళ్లి విద్యార్థులకు స్నాక్స్‌కు అయ్యే ఖర్చును హెచ్ఎంకు అందజేశాడు. నూతన వధువరులను గ్రామస్థులు, హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

బహిరంగ సభను జయప్రదం చేయాలి

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 19: విప్లవ పార్టీల పునరేకీకరణ కార్యక్రమంలో భాగంగా మార్చి 3 న ఖమ్మంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్ ప్రజాపంథా) జిల్లా నాయకులు కమ్మకొమటి నాగేశ్వరావు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని పిండిప్రోలులో జరిగిన పార్టీ మండల స్థాయి సమావేశంలో సభ ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు.

వీరోచిత నాయకుడు ఛత్రపతి శివాజి

కూసుమంచి, ఫిబ్రవరి 19: ఛత్రపతి శివాజీ విరోచిత పోరాట యోధుడు అని రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి అన్నారు. నేలకొండపల్లిలో సోమవారం జరిగిన శివాజీ జయంతి సందర్భంగా శివాజీ చిత్రపటానికి వారు పూలమాల వేసి నివాళి అర్పించారు.

రక్షణతో విధులకు రావాలి : సింగరేణి పీవో

అవగాహన ర్యాలీలో సింగరేణి పీవో, ఉద్యోగులు

సత్తుపల్లి, ఫిబ్రవరి 19: సింగరేణి ఉద్యోగులు ఇంటి నుంచి వచ్చేటప్పుడు రక్షణతో విధులకు రావాలని జేవీఆర్ ఓసీ పీవో వెంకటాచారి అన్నారు. సోమవారం అయ్యగారిపేట నుంచి జేవీఆర్, కిష్టారం ఓసీల వరకు హెల్మెట్‌తో ద్విచక్రవాహనాలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

పీవోని కలిసిన సింగరేణి ఉద్యోగులు

సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 19: జేవీఆర్ ఓసీలో సెకండ్ క్లాస్ మైనింగ్ అధికారులకు పదోన్నతులు కల్పించాలని కోరుతూ సోమవారం జేవీఆర్ ఓసీ పీవో వెంకటాచారికి మైనింగ్ అధికారులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ.. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పి.నర్సింహారావు, దుర్గాప్రసాద్, ప్రదీప్‌కుమార్, వేమారెడ్డి, రాజేశ్‌రెడ్డి, నూకరాజు, సంతోష్‌కుమార్, వేణుబాబు, దుర్గాప్రసాదరెడ్డి, కమల్‌దీప్ ఉన్నారు.

పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలి

కల్లూరు, ఫిబ్రవరి 19: పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ కుతుంబాక శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పరీక్షల దృష్ట్యా పూర్వ విద్యార్థులు ప్రతిరోజూ మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సోమవారం మధ్యాహ్న భోజన ముగింపు కార్యక్రమంలో వారు మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

గణపతి ఆలయంలో రాజశ్యామల యాగం

సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 19: పట్టణంలోని సచ్చిదానంద గణపతి ఆలయ ఆవరణలో నిర్వహిస్తున్న రాజసహిత దశ మహా విద్యాయాగంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే మట్టా రాగమయిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ యగం 108 రోజుల పాటు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ తోట సుజలరాణి, కిలారు వెంకటేశ్వరరావు, కాజా శ్రీను, వెల్ది జగన్మోహనరావు, చల్లగుళ్ల నర్సింహారావు పాల్గొన్నారు.

వద్దిరాజును కలిసిన మదన్‌లాల్

వద్దిరాజు రవిచంద్రకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్

వైరాటౌన్, ఫిబ్రవరి 19: రాజ్యసభకు రెండోసారి ఏకవగ్రీవంగా ఎన్నికైన వద్దిరాజు రవిచంద్రను వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

మోసపూరిత స్కీమ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

పోలీస్ కమిషనర్ సునీల్‌దత్

సీపీని మర్యాద పూర్వకంగా కలిసిన ఏసీపీలు

మామిళ్లగూడెం, ఫిబ్రవరి 19: మోసపూరిత స్కీమ్‌ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ అన్నారు. పోలీస్‌కమిషనర్ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌డేలో ఆయన మాట్లాడారు. ఇన్వెస్ట్‌మెంట్ స్కీం పేరుతో లక్షలు పెట్టుబడులు పెట్టిన దివ్యాంగులను మోసం చేశారని నగరానికి చెందిన పలువురు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అనంతరం బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు.

సీపీని కలిసిన ఖమ్మం రూరల్, ట్రాఫిక్ ఏసీపీలు

ఖమ్మం రూరల్ ఏసీపీ బి.తిరుపతిరెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ బి.శ్రీనివాసులు కమిషనర్ సునీల్‌దత్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

బాధితురాలికి సెల్‌ఫోన్ అందజేత

ఆటోలో మరిచిపోయిన సెల్‌ఫోన్‌ను సీసీ కెమెరాల సహాయంతో పట్టుకొన్న పోలీసులు కమాండ్ కంట్రోల్ సీఐ అంజలి చేతుల మీదుగా బాధితురాలికి అందజేశారు.

టెస్కాబ్ చైర్మన్‌ను కలిసిన దొండపాటి

డీసీసీబీ చైర్మన్ దొండపాటిని సన్మానిస్తున్న టెస్కాబ్ చైర్మన్ రవీందర్‌రావు

ఖమ్మం వ్యవసాయం, ఫిబ్రవరి 19 : జిల్లా కేంద్ర సహకార బ్యాంక్(డీసీసీబీ) చైర్మన్‌గా ఎన్నికైన దొండపాటి వెంకటేశ్వరరావు రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు(టెస్కాబ్) చైర్మన్ కొండూరి రవీందర్‌రావును మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం హైదరాబాద్‌లోని టెస్కాబ్ కార్యాలయంలో టెస్కాబ్ మేనేజింగ్ డైరెక్టర్ నేతి మురళీధర్‌రావు, కొండూరిని కలిశారు. ఈ సందర్భంగా వారు డీసీసీబీ చైర్మన్ దొండపాటికి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాతో సత్కరించారు. అనంతరం టెస్కాబ్‌లో జరిగిన క్రెడిట్ పాలసీ సబ్ కమిటీ సమావేశంలో ఖమ్మం ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ హోదాలో పాల్గొన్నారు.

పాఠశాలకు సౌండ్ బాక్స్ వితరణ

కల్లూరు, ఫిబ్రవరి 19: మండల పరిధిలోని చంద్రుపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తోపుడుబండి ఫౌండేషన్ నిర్వాహకులు సాధిక్‌అలీ సోమవారం పాఠశాల హెచ్ఎంకు మాజీ సర్పంచ్ గొల్లమందల ప్రసాద్, కాటంనేని వెంకటేశ్వరరావు, వల్లపనేని రవి చేతులమీదుగా సౌండ్ బాక్స్‌ను వితరణగా అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **నేలకొండపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **దోనేపల్లి వెంకటేశ్వర్లు**, S/o: **లాలయ్య, వయస్సు :** 57 సం॥లు, **వృత్తి :** వ్యవసాయము, **నివాసం :** ఇ.నెం. 2-53, కాకరవాయి గ్రామం, తిరుమలాయపాలెం మండలము, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్రయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా అశ్వారెన్సుల రిజిష్టారు మరియు కూసుమంచి సబ్ రిజిష్టారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం రెవిన్యూ జిల్లా, తిరుమలాయపాలెం మండల పరిధిలోని, కాకరవాయి రెవిన్యూ గ్రామములోని, కాకరవాయిగ్రామ కంఠం నందుగల అసెస్మెంట్ నెం. 312, ఇ.నెం. 2-166, విస్తీర్ణం : 290.92 చ॥గ॥ లేక తత్సమానం 243.24 చ॥మీ॥ విస్తీర్ణం గల స్థలము అందులో నిర్మాణము కాబడి ఉన్న A.C. Sheet Roof House (Including Toilets) నిర్మాణ వైశాల్యం : 934.90 చ॥అ॥ మరియు అందుగల శానిటరీ, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, సమస్త ఫిక్చర్స్ సహితముగా **డాక్యుమెంట్ నెం. 4269/2023** గల అట్టి విక్రయ స్థిరాస్తికి హద్దులు :**తూర్పు:** యస్.కె. భీషేర్ మరియు జి. మల్లయ్య గార్ల ఇల్లు, **పడమర :** సైదు కాలువ, **ఉత్తరం :** గ్రామపంచాయితీ రోడ్డు, **దక్షిణం :** ఇతరుల ఖాళీ స్థలము.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

వైభవంగా అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ

విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ దృశ్యాలు

వైరాటౌన్, ఫిబ్రవరి 19: వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవరం గ్రామంలో అభయాంజనేయస్వామి విగ్రహ, ధ్వజస్థంభ ప్రతిష్ఠ వైభవంగా జరిగింది. ప్రతిష్ఠా మహోత్సవానికి వేలాదిగా భక్తులు తరలిరావడంతో గ్రామంలో సందడి నెలకొన్నది. ఇంగువ రాజేశ్వర శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, కౌన్సిలర్లు మాదినేని సునీత, బత్తుల గీత, దారెల్లి పవిత్రకుమారి, గద్దె నీరజ, మాజీ మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, నాయకులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ధ్వజస్థంభం వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ వారు ఆధ్వర్యంలో సుమారు 20వేల మందికి మహా అన్నదానం నిర్వహించారు.

గంగారం పీహెచ్‌సీ తనిఖీ

రికార్డులు తనిఖీ చేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో తలారి సీతారామ్

సత్తుపల్లి రూరల్, ఫిబ్రవరి 19: మండల పరిధిలోని గంగారం పీహెచ్‌సీని డిప్యూటీ డీఎంహెచ్‌వో తలారి సీతారామ్ సోమవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగుల గదులను పరిశీలించి ఓపీ వివరాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని స్పష్టం చేశారు. ఆయన వెంట వైద్యులు కిరణ్, సీహెచ్‌వో ప్రమీలారాణి, వైద్య సిబ్బంది, ఆశలు ఉన్నారు.

రాష్ట్రస్థాయి డ్రామా పోటీలకు విద్యార్థుల ఎంపిక

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 19 : రాష్ట్రస్థాయిలో జరిగే స్పెల్ విజర్డ్, డ్రామా పోటీలకు పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాస్థాయిలో నగరంలోని ఎన్ఎస్సీ కెనాల్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ పోటీల్లో పిండిప్రోలు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొని తమ ఆంగ్లభాషా ప్రావీణ్యాన్ని డ్రామా రూపంలో ప్రదర్శించి న్యాయ నిర్ణేతలను మెప్పించారు. విద్యార్థులను ప్రోత్సహించిన ఆంగ్ల టీచర్ నిర్మలను హెచ్ఎం అభినందించారు.

పంచాయతీరాజ్ ఈఈగా వెంకటరెడ్డి

మామిళ్లగూడెం, ఫిబ్రవరి 19: పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్‌గా గుర్రాల వెంకటరెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన పాండురంగ విఠల్‌ను పీఆర్ ఎస్ఈ కార్యాలయానికి బదిలీ చేశారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **నేలకొండపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **పులుబూరు రాములు**, S/o: **వీరయ్య, వయస్సు :** 47 సం॥లు, **వృత్తి :** డ్రైవర్, **నివాసం :** సుద్దవాగుతండ, ముజాహిద్‌పురం గ్రామము, తిరుమలాయపాలెం మండలము, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్రయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా అశ్వారెన్సుల రిజిష్టారు మరియు కూసుమంచి సబ్ రిజిష్టారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం రెవిన్యూ జిల్లా, తిరుమలాయపాలెం మండల పరిధిలోని, ముజాహిద్‌పురం రెవిన్యూ గ్రామములోని, సుద్దవాగుతండ గ్రామపంచాయితి పరిధిలోని, సుద్దవాగుతండ గ్రామ కంఠం నందుగల అసెస్మెంట్ నెం. 164, ఇ.నెం. 1-63/1, విస్తీర్ణం : 241.67 చ॥గ॥ లేక తత్సమానం 202.06 చ॥మీ॥ విస్తీర్ణం గల స్థలము అందులో నిర్మాణము కాబడి ఉన్న R.C.C. House (Including Tilets) నిర్మాణ వైశాల్యం : 245.16చ॥అ॥ A.C.C.Sheet House నిర్మాణ వైశాల్యం : 254.73 చ॥అ॥. మరియు అందుగల శానిటరీ, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, సమస్త ఫిక్చర్స్ సహితముగా **డాక్యుమెంట్ నెం. 263/2024** గల అట్టి ఈ దాన స్థిరాస్తికి హద్దులు :**తూర్పు:** పి.మల్సూర్ గారి ఇల్లు, **పడమర :** సి.యస్. మల్సూర్ గారి ఇంటికి వెళ్ళు దారి. **ఉత్తరం :** గ్రామ పంచాయితి రోడ్డు, **దక్షిణం :** యం.ఉప్పలయ్య గారి ఖాళీ స్థలము.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం-2 బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **కాలంగి ఇమ్మానియేల్ బాబు** S/o: **జాన్, వయస్సు :** 48సం॥లు, **వృత్తి :** వ్యాపారం, **నివాసం :** ఇ.నెం. 5-1-236, ఎస్.పి. ఆఫీస్ రోడ్, చర్చి కాంపౌండ్, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్రయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా, కూసుమంచి సబ్ జిల్లా, ఖమ్మం జిల్లా ప్రజాపరిషత్, కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలో, రఘునాథ పాలెం మండలం కోయచలక గ్రామపంచాయితీ పరిధిలో, కోయచలక రెవిన్యూ గ్రామ సర్వే నెం. 17/ఆ/1/2, 17/ఆ/1, 18/ఆ, 17/ఆ/1/3, 17/ఆ/2 మరియు 18/ఆ మిం.లే. ప్లాటు నెంబరు : 190, **డాక్యుమెంట్ నెం. 6571/2018.** విస్తీర్ణము : చ॥గ॥ 172-22=143-99 చ॥మీ॥ గల స్థిరాస్తికి సేవేన ఖాళీ స్థలమునకు హద్దులు : **తూర్పు:** 30 అడుగుల వెడల్పు గల ప్రపోజుడ్ రోడ్డు, **పడమర :** ప్లాటు నెంబరు : 191, **ఉత్తరం :** ప్లాటు నెంబరు : 189, **దక్షిణము :** ఆర్ & బి రోడ్డు.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిరపెడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **లాపావత్ సూర్య**, S/o: **భాద్య (లేటు), వయస్సు :** 30 సం॥లు, **వృత్తి :** కూలీ, **నివాసం :** హైదరన్‌సాయి పేట గ్రామం, తిరుమలాయపాలెం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్రయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు